
గోవిందరావుపేట : కోటగడ్డలో అధికారులకు సూచనలిస్తున్న అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్

## 'ప్రజాపాలన'ను సద్వినియోగం చేసుకోవాలి

- నిరక్షరాస్యుల దరఖాస్తులు వలంటీర్లు నింపాలి
- అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, శ్రీజ
- కేంద్రాల పరిశీలన
- పలు గ్రామాల్లో అభయహస్తం ఫారాల స్వీకరణ

గోవిందరావుపేట/ వెంకటాపురం (నూగూరు)/ మంగపేట/ వెంకటాపూర్, డిసెంబర్ 29 : ప్రజాపాలన కార్యక్రమాన్ని అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, శ్రీజ అన్నారు. శుక్రవారం వారు వేర్వేరుగా గోవిందరావుపేట మండలకేంద్రం, కోటగడ్డ, వెంకటాపురం (నూగూరు) మండలం ఉప్పేడు వీరాపురం గ్రామాల్లో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు. దరఖాస్తుల స్వీకరణలో అధికారులు ప్రజలకు సహకరిస్తూ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. నిరక్షరాస్యులకు వలంటీర్ల ద్వారా దరఖాస్తులు నింపేలా చూడాలన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ శ్రీజ వెంకటాపురం (నూ) మండల కేంద్రంలోని మీసేవా కేంద్రాలను తనిఖీ చేశారు. వారివెంట గోవిందరావుపేట ఎంపీపీ సూడి శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్లు అల్లం రాజ్‌కుమార్, సరికొమ్ముల సమ్మయ్య, ఎంపీడీవోలు ప్రవీణ్‌కుమార్, అడ్డూరి బాబు, ఎంపీవోలు సాజిదాబేగం, హనుమంత్‌రావు, ఎస్సై రేఖా అశోక్, ఉప సర్పంచ్ హన్మంతరావు, ఏవో జితేందర్‌రెడ్డి, కార్యదర్శి ప్రవీణ్ ఉన్నారు. మంగపేట మండలం అకినేపల్లి మల్లారంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, మండల ప్రత్యేక అధికారి తుల రవి, బ్రాహ్మణపల్లిలో తహసీల్దార్ వీరస్వామి, కత్తిగూడెంలో ఎంపీడీవో శ్రీధర్, రామచంద్రునిపేటలో ఎంపీవో మమత ఆధ్వర్యంలో దరఖాస్తులు స్వీకరించారు. శనివారం కమలాపురం, పూరేడుపల్లి, కొత్తూరుమొట్లగూడెం, కోమటిపల్లి గ్రామాల్లో దరఖాస్తులు తీసుకోనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎస్సై రవికుమార్, వ్యవసాయ శాఖ అధికారి చేరాలు, మిర్చిబోర్డు డైరెక్టర్ సాంబశివరెడ్డి, సూపరింటెండెంట్ ఆలేటి సుదర్శన్, డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్వర్‌రావు, ఆర్‌ఐలు కుమారస్వామి, యేసుపాదం పాల్గొన్నారు. వెంకటాపూర్ మండలంలోని నారాయణగిరిపల్లిలో 249, జవహర్‌నగర్‌లో 206, కేశవాపూర్‌లో 481, ఇంచెంచెరువుపల్లి గ్రామాల్లో 240 దరఖాస్తులను స్వీకరించినట్లు మండల ప్రత్యేక అధికారి, జిల్లా మత్స్య శాఖ అధికారి పిల్లి శ్రీపతి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ శివకుమార్ పాల్గొన్నారు. జవహర్‌నగర్‌లో జరిగిన ప్రజాపాలన కార్యక్రమాన్ని అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.


వెంకటాపురం (నూగూరు) : దరఖాస్తు కేంద్రం వద్ద అధికారులతో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ శ్రీజ


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్


**WANTED**

★Wanted Experienced Lab-Technician, Pharmacist, PRO & Superwiser to Work at SRI SRI CARDIAC CENTER, Hanumakonda, Contact: 9966653521, 8639082085.
NTW-5682

**అమ్మబడును**

★సుబేదారి నందు గల గర్ల్స్ హాస్టల్ ఫర్నిచర్‌తోని అమ్మబడును. హాస్టల్లో ఉండి వంట చేయుటకు వంట మనిషి కావలెను. (లేడీస్). సంప్ర: 8328620934.
NTW-321540

**HOUSE FOR SALE**



★Hunter Road 600 Sq.yds., E/F Property with (G+1) Independent House Built in 200 yds. for Sale @ Subedari Road, Hanumakonda. Genuine Buyers only Contact @ 9052224110.
NT-319210

**CHANGE OF NAME**

I the undersigned KALSANI SRINIVAS REDDY of etc., now lately called KALSANI SRINIVAS employed as Multi Purpose Health Supervisor (Male), Emp. I.D.No. 2130854, Dist. Medical and Health Office, Mahabubabad, Telangana State.

**CHANGE OF NAME**

★I, KHADER SHARIEF (Old Name), R/o. H.No. 14-3-203, Mandi Bazar, Waranagal-506 002, Telangna, India. I have changed my Name as MOHMAD KHADER SHARIEF (New Name) for all future purposes.
NTW-00

**CHANGE OF NAME**

★I, PODEM RESHMA (New Name), previously PODEM RESHAMA (Old Name), W/o. PAYAM KRANTHI KUMAR, R/o. H.No. 5-49/1, Peddagollagudem, Wazeedu Mandal, Mulugu Dist.-507136, T.S., solemnly declare.
NTW-00

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565


# అర్హులకు సంక్షేమ ఫలాలు అందాలి

- ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు
- రెండో రోజూ గ్రామసభలు

భూపాలపల్లి రూరల్/ రేగొండ/ టేకుమట్ల/ మల్హర్/ కాటారం/ పలిమెల, డిసెంబర్ 29: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందేలా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం భూపాలపల్లి పట్టణంలోని 16వ వార్డు రాంనగర్, 17వ వార్డు సుభాష్‌కాలనీ, 22వ వార్డు లక్ష్మీనగర్, గణపురం మండలంలోని బుద్దారంలో ప్రజాపాలన గ్రామసభల్లో రెండో రోజూ దరఖాస్తులు స్వీకరించారు. గణపురం మండలం బుద్దారంలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన ఉంటుందని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. భూపాలపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, ముంజాల రవీందర్‌గౌడ్, డీఆర్డీవో పురుషోత్తం, తహసీల్దార్ సతీష్‌కుమార్, ఎంపీడీవో అరుంధతి, వైస్ ఎంపీపీ అశోక్ పాల్గొన్నారు. రేగొండ మండలంలోని రేపాకపల్లి, లింగాల, ఆర్‌జీతండా, సుల్తాన్‌పూర్, వేంకటేశ్వర్లపల్లి, చెన్నాపురం, పోచంపల్లి గ్రామాల్లో గ్రామ సభలను మండల ప్రత్యేక అధికారి సామ్యూల్ ప్రారంభించారు. ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఎంపీడీవో సురేందర్‌గౌడ్, తహసీల్దార్ సత్యనారయణస్వామి, రవికుమార్, మండల వ్యవసాయ అధికారి వాసుదేవారెడ్డి, సతీశ్‌బాబు ఉన్నారు. టేకుమట్ల మండలంలోని పలు గ్రామాల్లో దరఖాస్తులు స్వీకరించారు. ప్రత్యేక అధికారి శైలజ, ఎంపీడీవో అనిత, తహసీల్దార్ మంజుల, ఎంపీవో సురేష్ పాల్గొన్నారు. మల్హర్ మండలం తాడిచర్లలో దరఖాస్తుల కొరత ఏర్పడింది. ప్రజలు పెద్ద సంఖ్యలో రాగా దరఖాస్తు ఫారాల కోసం ఎగపడ్డారు. ముందుగా తెల్లరేషన్ కార్డు ఉన్న వారి ఇంటి వద్దకు వచ్చి దరఖాస్తు ఫారం ఇస్తామని తెలిపిన అధికారులు, ఆతర్వాత ఇవ్వకపోవడంతో కౌంటర్ల వద్ద గందరగోళ పరిస్థితి నెలకొంది. దరఖాస్తు ఫారాలు లేకపోవడంతో అధికారులు కౌంటర్లు మూసి వెళ్లిపోయారు. కాటారం మండలంలోని నస్తూరుపల్లి, గుమ్మళ్లపల్లి, విలాసాగర్, ఆదివారంపేట, శంకరంపల్లి, కొత్తపల్లిలో దరఖాస్తులను స్వీకరించారు. శంకరంపల్లిలో ఎంపీపీ పంతకాని సమ్మయ్య హాజరై గ్యారెంటీల గురించి వివరించారు. మండల ప్రత్యేక అధికారి సంజీవరావు, ఎంపీడీవో శంకర్‌నాయక్, ఎంపీవో ఉపేంద్రయ్య, ఇంజినీర్ రమేశ్, తహసీల్దార్ నాగరాజు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాజశేఖర్ పాల్గొన్నారు. పలిమెల మండల కేంద్రంతోపాటు పంకెన, సర్వాయిపేట, ముకునూరు, నీలంపల్లి, మోదేడు గ్రామాల్లో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని మండల ప్రత్యేకాధికారి విజయభాస్కర్ పరిశీలించారు. టీమ్‌లీడర్ పృథ్వీరాజ్, పంకెన ప్రత్యేకాధికారి రవికుమార్, పంచాయతీ కార్యదర్శులు శ్రీధర్, సల్మాన్ పాల్గొన్నారు.


భూపాలపల్లి రూరల్ : బుద్దారంలో దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, అధికారులు

# 'ప్రజా పాలన'లో దరఖాస్తు చేసుకోవాలి


ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కలెక్టర్ భవేశ్‌మిశ్రా

**అంబట్‌పల్లి గ్రామ సభలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

మహదేవపూర్, డిసెంబర్ 29 : అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని రాష్ట్ర ఐటీ, ఇండస్ట్రీస్, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని అంబట్‌పల్లిలో ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని కలెక్టర్ భవేశ్‌మిశ్రా, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఎల్‌పీవో సుధీర్‌కుమార్, ఎంపీపీ బన్సోడ రాణీబాయి, జడ్పీటీసీ గుడాల అరుణ, సర్పంచ్ ఎర్రవెల్లి విలాస్‌రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండీ అక్బర్‌ఖాన్, ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్, పీఏసీఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, ఎంపీడీవో రవీంద్రనాథ్, ఎంపీవో ప్రసాద్ పాల్గొన్నారు.

### గంజాయి తరలిస్తున్న యువకుల అరెస్ట్

**పోలీసుల అదుపులో 9మంది, పరారీలో ఐదుగురు**

వాజేడు, డిసెంబర్ 29 : ఒడిశా నుంచి గంజాయి తరలిస్తున్న యువకులను అరెస్టు చేసినట్లు సీఐ బీ కుమార్, వాజేడు ఎస్సై చావళ్ల వెంకటేశ్వర్‌రావు తెలిపారు. వారి కథనం ప్రకారం.. పక్కా సమాచారం మేరకు మండలంలోని జగన్నాథపురం వై జంక్షన్ వద్ద ఎస్సై వెంకటేశ్వర్‌రావు పోలీస్ సిబ్బందితో శుక్రవారం వాహన తనిఖీలు చేస్తున్నారు. వెంకటాపురం వైపు నుంచి వస్తున్న కారుతో పాటు రెండు ద్విచక్ర వాహనాలను తనిఖీ చేశారు. కారు డిక్కీ, బైకుల్లో దాచిన రూ.93 వేల విలువ గల 4 కిలోల గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. కారులో ఉన్న ఐదుగురు, బైక్‌లపై ఉన్న నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారితో పాటు మరో రెండు బైకులపై వచ్చిన ఐదుగురు నిందితులు పారిపోయినట్లు చెప్పారు. గంజాయి సేవించే వాజేడు, తాడ్వాయి మండలాలకు చెందిన 14 మంది స్నేహితులయ్యారు. డిసెంబర్ 31న గంజాయి విక్రయించేందుకు ఒడిశాలోని కలిమెల గ్రామంలో 4 కిలోల గంజాయి కొనుగోలు చేశారు. తిరిగి వస్తుండగా జగన్నాథపురం వై జంక్షన్ వద్ద పోలీసులు పట్టుకున్నారు. వీరితో తొమ్మిది మందిని అదుపులోకి తీసుకోగా ఐదుగురు పారిపోయారు. నిందితుల్లో తాడ్వాయి మండలం మేడారానికి చెందిన చిడెం సిద్దార్థ, గండికోట అఖిల్, కొత్తూరుకు చెందిన గజ్జల మధుకర్, కర్రెంగుల మధుకర్, పందెళ్ల సాయి, కన్నెపల్లికి చెందిన పాయం సుధీర్, వాజేడు మండలం కొప్పునూరుకు చెందిన వై సాకేత్, మరో ఏడుగురు మైనర్లు ఉన్నట్లు వెల్లడించారు. నిందితుల నుంచి సెల్‌ఫోన్లు, కారు, బైకులు స్వాధీనం చేసుకొని వారిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. పారిపోయిన వారిని త్వరలోనే పట్టుకుంటామన్నారు.

### దళిత బంధు సాధన సమితి ఏర్పాటు

కాటారం, డిసెంబర్ 29: కాటారం సబ్ డివిజన్ పరిధి ఐదు మండలాల దళితబంధు సాధన సమితిని ఎన్నుకున్నారు. కాటారంలోని ఎల్‌పీజీ గార్డెన్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఈ కమిటీని ఎన్నుకున్నారు. గత ప్రభుత్వం, జిల్లా అధికారుల అకౌంట్లలో వేసిన దళిత బంధు డబ్బులను తమకే ఇవ్వాలని, దళితబంధు డబ్బుల సాధన కోసం ఈ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమించనున్నట్లు తెలిపారు. గౌరవ అధ్యక్షుడిగా రామిళ్ల కిరణ్, ఉపాధ్యక్షులుగా వేమునూరి జక్కన్న, మధు, ప్రధాన కార్యదర్శిగా నాగుల్ల సంపత్, గౌరవ సలహాదారుగా పంతకాని సడవలి, మహిళా అధ్యక్షురాలిగా మమత, అధికార ప్రతినిధిగా జక్కు శ్రావణ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఐదు మండలాలకు అధ్యక్షులను నియమించినట్లు తెలిపారు.

### రెండో రోజూ 12,087 దరఖాస్తుల స్వీకరణ

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 29: జయశంకర్ జిల్లాలో రెండో రోజైన శుక్రవారం ప్రజాపాలన గ్రామ సభల్లో ప్రజల నుంచి 12,087 దరఖాస్తులను అధికారులు స్వీకరించినట్లు కలెక్టర్ భవేశ్‌మిశ్రా ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని భూపాలపల్లి మండలంలో 734, చిట్యాలలో 665, గణపురంలో 1900, కాటారంలో 875, మహదేవ్‌పూర్‌లో 1174, మల్హర్‌రావులో 480, మొగుళ్లపల్లిలో 1534, మహాముత్తారంలో 1174, రేగొండలో 1134, పలిమెలలో 558, టేకుమట్లలో 806, భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో 1,053 దరఖాస్తులను స్వీకరించినట్లు వివరించారు.

**ములుగు జిల్లాలో 11,217..**

ములుగు, డిసెంబర్ 29 (నమస్తే తెలంగాణ) : ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లాలోని శుక్రవారం 34 జీపీల్లో గ్రామ సభలు నిర్వహించి 11,217 మంది నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. తొలి రోజు 4,240, రెండో రోజు 11,217 దరఖాస్తులను స్వీకరించారు. రెండు రోజుల్లో 15,637 దరఖాస్తులను స్వీకరించినట్లు అధికారులు వెల్లడించారు.

### వైభవంగా మహా పడిపూజ

కృష్ణకాలనీ, డిసెంబర్ 29: భూపాలపల్లి పట్టణం కారల్‌మార్క్స్ కాలనీలోని అయ్యప్ప సహస్ర లింగేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం మహా పడిపూజ వైభవంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకుడు కే కృష్ణమాచార్యులు మంత్రోచ్ఛారణల నడుమ నిర్వాహకులైన మామిడాల సుమలత, రవీందర్‌రెడ్డి దంపతులు అయ్యప్ప స్వామికి అభిషేకాలు ప్రత్యేక పూజలు చేశారు. పడిపూజలో అయ్యప్పస్వామి స్మరణతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. అనంతరం అయ్యప్ప స్వాములకు అన్నదానం చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ లట్ట రాజబాబు, ఆలయ కమిటీ సభ్యులు రత్నం శివారెడ్డి, కోరె కుమార్, భాగవతం వీరస్వామి, గురుస్వాములు లక్ష్మీనారాయణ, బండారి రమేశ్, బండం పద్మారెడ్డి, గంట్ల దేవేందర్‌రెడ్డి, పంతాటి రామన్న, బుద్ది లక్ష్మణస్వామి, మామిడాల హర్షవర్ధన్‌రెడ్డి, చల్లా శ్రీనివాస్‌రెడ్డి, జంగపల్లి రాయమల్లు, వేముల రాజమౌళి పాల్గొన్నారు.

### 'చెరువుల మరమ్మతులకు నిధులు ఇవ్వండి'

జయశంకర్ భూపాలపల్లి, డిసెంబర్ 29 (నమస్తే తెలంగాణ): భూపాలపల్లి నియోజకవర్గంలో భారీ వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి విన్నవించారు. ఈమేరకు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాశ్‌రెడ్డి, పార్టీ జిల్లా నేత అప్పం కిషన్ ద్వారా వినతిపత్రాన్ని మంత్రికి పంపించారు. నియోజకవర్గంలో 162 చెరువులు తెగిపోయాయని, మరమ్మతుల కోసం నిధులు మంజూరు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

### సర్వీస్ నంబర్ అడిగితే.. మీటర్ తీసుకొచ్చింది

మంగపేట, డిసెంబర్ 29 : ప్రభుత్వ ఆరు గ్యారెంటీల్లో ఒకటైన గృహ జ్యోతి కోసం ఓ వృద్ధురాలు ఏకంగా కరెంటు మీటరే తీసుకొచ్చింది. ఈ ఘటన మండలంలోని నిమ్మగూడెం గ్రామంలో జరిగింది. వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన పోలబోయిన బాయమ్మ ప్రజా పాలన గ్రామ సభలో దరఖాస్తు ఇచ్చేందుకు వచ్చింది. ఈ క్రమంలో గృహజ్యోతి కోసం సర్వీస్ నంబర్ అడుగగా తన ఇంటి వద్ద ఉన్న పాత మీటర్‌ను తీసుకొచ్చి అధికారులకు చూపించింది. దీంతో విస్మయానికి గురైన అధికారులు కొత్త మీటర్ సర్వీస్ నంబర్ తీసుకురావాలని వృద్ధురాలికి సూచించారు. అక్కడే ఉన్న పంచాయతీ కార్యదర్శి రాంబాబు వృద్ధురాలికి అవగాహన కల్పించడంతో అక్కడి నుంచి వెనుదిరిగింది.


పాత కరెంటు మీటర్ తీసుకొచ్చిన బాయమ్మ

## ఆడ్వాలపల్లిలో భూనిర్వాసితుల గ్రామ సభ


భూనిర్వాసితుల గ్రామ సభలో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు

మల్హర్, డిసెంబర్ 29: మండలంలోని తీగలవాగు ప్రాజెక్టులో భూములు కోల్పోయిన నిర్వాసితులతో శుక్రవారం ఆడ్వాలపల్లి గ్రామ పంచాయతీలో జయశంకర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు గ్రామ సభ నిర్వహించారు. నిర్వాసితులు భూములను కోల్పోగా సోషల్ ఎకనామికల్ సర్వే ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఈ గ్రామ సభలో లబ్ధిదారుల లిస్టును తహసీల్దార్ శ్రీనివాస్ చదివారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ సోషల్ ఎకనామికల్ సర్వేలో తప్పిపోయిన లబ్ధిదారులు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఎంపీపీ మల్హల్‌రావు, సర్పంచ్ రాజూనాయక్, ఎంపీడీవో నరసింహమూర్తి, ఇరిగేషన్ డీఈ మధుసూదన్ ఏఈ రంజిత్, ఆర్ఐ సరిత పాల్గొన్నారు.


గ్రామస్తుడి దరఖాస్తు ఫారాన్ని నింపుతున్న కలెక్టర్ త్రిపాఠి

### దరఖాస్తులో వివరాలు స్పష్టంగా ఉండాలి

- ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి
- ఫారం నింపిన కలెక్టర్

ఏటూరునాగారం, డిసెంబర్ 29 : ఒకే దరఖాస్తులో ప్రభుత్వం అందించే ఆరు పథకాలకు సంబంధించిన ప్రొఫార్మా ఉన్నందున ప్రతి ఒక్కరూ వివరాలు స్పష్టంగా నింపాలని ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మండలంలోని చిన్నబోయినపల్లి, రాయబందం, కోయగూడ గ్రామాల్లో శుక్రవారం అధికారులు ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా చిన్నబోయినపల్లి, రాయబందం గ్రామాలను కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. దరఖాస్తులు నింపే విధానంపై స్థానికులు వ్యక్తపరిచిన సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. రాయబందం గ్రామంలోని గొత్తికోయ గిరిజన కుటుంబాల దరఖాస్తు ఫారాలపై ప్రభుత్వ నంబర్ వేసి వాటి గురించి కలెక్టర్ వారికి వివరించారు. కలెక్టరే స్వయంగా దరఖాస్తు ఫారాన్ని నింపి చూపించారు. అక్కడ నివాసముంటున్న 30 కుటుంబాలకు ఆమె ఫారాలను అందజేసి స్కీంపై అవగాహన కల్పించారు. దరఖాస్తు ఫారాల్లో అవసరమైన వివరాలు నింపి ఆరో తేదీలోపు అధికారులకు అందజేయాలని అంగన్‌వాడీ టీచర్ లక్ష్మిని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట జడ్పీ సీఈవో ప్రసూనారాణి, తహసీల్దార్ సృజన్‌కుమార్, జిల్లా వెల్ఫేర్ అధికారి ప్రేమలత, ఎంపీడీవో వేణుగోపాల్, కార్యదర్శి కృష్ణారావు ఉన్నారు.


హాస్టల్‌లో భోజనాన్ని పరిశీలిస్తున్న ఐటీడీఏ పీవో అంకిత్

### పాఠశాలను తనిఖీ చేసిన ఐటీడీఏ పీవో

గోవిందరావుపేట, డిసెంబర్ 29 : మండలంలోని ప్రాజెక్టు నగర్ గిరిజన బాలికల సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఐటీడీఏ పీవో అంకిత్ శుక్రవారం తనిఖీ చేశారు. వంట గదిని పరిశీలించి భోజనాన్ని పరిశీలించి, మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. వర్కర్ల పనితీరును డిప్యూటీ వార్డెన్‌ను అడిగి తెలుసుకున్నారు. వరదలతో దెబ్బతిన్న సైన్స్ ల్యాబ్, టాయిలెట్ బాక్స్‌లు, ప్రహరీని పరిశీలించారు. యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని టెక్నికల్ అసిస్టెంట్ జ్యోతిని ఫోన్‌లో ఆదేశించారు. ఆర్వో వాటర్ ప్లాంట్ పనితీరు, మిషన్ భగీరథ, నీటి సరఫరా, వార్డెన్‌ను అడిగి తెలుసుకున్నారు. స్టడీ మెటీరియల్ అందించాలని టెన్త్ విద్యార్థులు కోరగా జనవరి మొదటి వారంలో సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు.


సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో పాణిని

### విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలి

ములుగు రూరల్, డిసెంబర్ 29 : విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన బోధన అందించాలని డీఈవో పాణిని సూచించారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో జిల్లాలోని తొమ్మిది కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలల స్పెషల్ ఆఫీసర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతి, లక్ష్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. 10వ తరగతి విద్యార్థులకు జనవరి 1 నుంచి ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలని సూచించారు. సమావేశంలో సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు బద్దం సుదర్శన్ రెడ్డి, రాజు, రమాదేవి, సాంబయ్య, మనోహర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

### ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

ములుగురూరల్, డిసెంబర్ 29 : ములుగు జిల్లా కేంద్రంలోని భరోసా కేంద్రంలో సర్వీస్ రెగ్యులరైజేషన్ హక్కులు లేకుండా కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేసేందుకు మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎస్పీ గౌష్‌ఆలం ఒక ప్రకటనలో తెలిపారు. కౌన్సిలర్ ఉద్యోగానికి ఎంఎస్సీ సైకాలజీ, ఎంఏ సైకాలజీ, ఎంఎస్‌డబ్ల్యూ, సపోర్టు పర్సన్ ఆఫీసర్ ఉద్యోగానికి ఎంఎస్‌డబ్ల్యూ, చైల్డ్ డెవలప్‌మెంట్, సైకాలజీ విభాగంలో మాస్టర్స్ పూర్తి చేసి ఉండాలని, లీగల్ సపోర్ట్ ఆఫీసర్ ఉద్యోగానికి ఎల్‌ఎల్‌బీ, ఎల్‌ఎల్‌ఎం, రిసెప్షనిస్ట్ ఉద్యోగానికి గ్రాడ్యుయేట్‌తో పాటు కంప్యూటర్ లిటరేట్ ఉండాలని, మల్టీపర్పస్ హెల్త్ వర్కర్‌కు బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం, ఏఎన్ఎం ఉండాలని తెలిపారు. ఆసక్తి గల మహిళా అభ్యర్థులు https://womensafetywing.telangana.gov.in/careers/ ద్వారా 15 రోజుల్లో దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు Careers.Wsw@gmai.com వెబ్‌సైట్‌లో సంప్రదించాలని సూచించారు.

### జనవరి 4వరకు పత్తి కొనుగోళ్లు బంద్

ములుగురూరల్, డిసెంబర్ 29 : మండలంలోని మూడు జిన్నింగ్ మిల్లుల్లో పత్తి నిల్వలు అధికంగా ఉండడంతో పాటు సాధారణ సెలవులు ఉన్నందున ఈ నెల 31 నుంచి జనవరి 4వరకు కొనుగోళ్లు నిలిపివేస్తున్నట్లు మార్కెట్ కమిటీ ప్రత్యేక కార్యదర్శి సుచిత్ర శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు 5న జరిగే కొనుగోళ్లకు పత్తి తీసుకురావాలని సూచించారు.

### క్రీడా దుస్తుల ఆవిష్కరణ

చిట్యాల, డిసెంబర్ 29 : మండల కేంద్రంలోని పీఏసీఎస్ మైదానంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో జనవరి 3 నుంచి 6 వరకు నిర్వహించనున్న క్రీడలకు సంబంధించిన దుస్తులను శుక్రవారం ఎస్సై ఎండీ షాఖాన్ ఆవిష్కరించారు. జిల్లా స్థాయి పోటీలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై సూచించారు. ఏబీవీపీ ప్రాంత కార్య సమితి సభ్యులు రాజ్‌కుమార్, పీఈటీలు సమ్మయ్య, ఉమ, వెన్నెల, భాస్కర్, రాకేశ్ పాల్గొన్నారు.

### బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

మంగపేట/ తాడ్వాయి, డిసెంబర్ 29 : మంగపేట మండలం మల్లూరు గ్రామానికి చెందిన రావుల వెంకటేశ్వర్లు, తాడ్వాయి మండలం గంగారం జీపీ పరిధి బంజర ఎల్లాపురం గ్రామానికి చెందిన కొట్టం సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బాధిత కుటుంబాలను శుక్రవారం శ్రీరామ కృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగ రమేశ్ పరామర్శించి ఒక్కొక్కరికి రూ.4వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో మల్లూరు ఆలయ చైర్మన్ ముకుందం, ఎర్రంగాని మోహన్‌రావు, బోలా శశిధర్, మహిళా అధ్యక్షురాలు ఎగ్గడి మమత, బండి జయమ్మ, బండి ఉమ, తమ్మళ్ల సమ్మయ్య, గ్రామపెద్దలు రోశయ్య, లక్ష్మినారాయణ, మంగన్న విజయ్‌కుమార్, సురేశ్, సంపత్‌కుమార్, శంకర్, ప్రభాకర్ పాల్గొన్నారు.

### 'సీతమ్మ సేవలు అభినందనీయం'

వెంకటాపూర్, డిసెంబర్ 29 : అటెండర్ సీతమ్మ సేవలు అభినందనీయమని ఎంపీపీ బుర్ర రజితా సమ్మయ్య, అడిషనల్ డీఆర్‌డీవో బాలకృష్ణ అన్నారు. ఎంపీడీవో ఆఫీస్‌లో అటెండర్‌గా విధులు నిర్వర్తిస్తున్న సీతమ్మ శుక్రవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు సీతమ్మను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్లు వ్యాసచందర్, శ్రీను, జూనియర్ అసిస్టెంట్ రవి, ఎంపీటీసీ జంగిలి శ్రీలత, ఏపీవోలు అంకూస్, సునీత, ఈసీ సురేశ్ పాల్గొన్నారు.